విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 13 ఫిబ్రవరి 2025 8 పేజీలు

నూతన కౌలు చట్టం తీసుకురావాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కౌలురైతుల సంక్షేమం, రక్షణ కోసం తక్షణమే నూతనంగా సమగ్రమైన కౌలుచట్టాన్ని తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కౌలురైతుల సంక్షేమానికి, రక్షణ కోసం తక్షణమే నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ కృష్ణా జిల్లా చల్లపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం రైతు, కౌలురైతుల సంఘం ప్రతినిధి బృందం రెవిన్యూ ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తివుతున్న ఇంతవరకు కౌలు చట్టాన్ని తీసుకురావడంలో విఫలమైందని విమర్శించారు. చట్టం లేకపోవడం వల్ల వ్యవసాయ, ఉద్యాన పంటలకు, బ్యాంకులు ఇచ్చే పంట రుణాలు కౌలురైతులు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తం గా 32 లక్షల మంది కౌలురైతులు ఉంటే కౌలు గుర్తింపు కార్డులు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలన్నారు. . భూ యజమానులు కౌలుకు సాగు చేస్తున్న కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించకుండా తమ సమీప బంధువులకి గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారని, ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీలో కౌలురైతులకు రూ. 3820 కోట్లు పంట రుణాల కింద ఇచ్చామని చెప్పటం వట్టి బూటకం అన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు గుర్తింపు కార్డులు లేవని, పంటరుణాలు ఇవ్వలేదని అలాంటప్పుడు ఇచ్చిన పంటలు రుణాలు బినామీ వారే పొందారని అన్నారు. బినామీ కౌలుగుర్తింపు కార్డులు కలిగిన వారికి పంట రుణాలు ఇచ్చి కౌలురైతులకు ఇచ్చామని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం పండించిన పంటలను "ఈ" పంటలో నమోదు చేసుకోలేకపోయారన్నారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటలను మిగతా 2 లో ...

పోలింగ్ కేంద్రాల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం బాధ్యతగా విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఉదయం ప్రిసైడింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తహశీల్దార్లు, సెక్టార్ అధికారులకు, మధ్యాహ్నం అసిస్టెంట్ ప్రిసైడింగ్ మిగతా 2 లో ...

'రియల్‌గురు' లక్ష్యం...

పాతనేరస్తులే!

- 13 ఏళ్ల నాటి సివిల్ వివాదాన్ని బయటకు తీసిన ఉన్నతాధికారి, ఆపై అరెస్టు
- కేసు వివరాల ప్రొసీడింగ్స్ సరిగాలేవంటూ తిప్పి పంపిన న్యాయమూర్తి
- ఆ తర్వాత రోజు నిందితుడిని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు, రిమాండు విధింపు

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్ : పదవి ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఉద్దేశంతో ఉన్న ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లోని 'రియల్ గురు'గా ఒక ఉన్నతాధికారి కాసుల కోసం పాత కేసులను తిరగతోడే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే ప్రతి రోజూ ఏదోక పోలీస్ స్టేషన్‌ను విజిట్ చేసి ఏళ్లనాటి సివిల్ వివాదాల వివరాలను బయటకు తీయిస్తున్నారు. అందులో భాగంగానే 13 ఏళ్ల క్రితం అప్పటి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక స్థలానికి సంబంధించిన నమోదైన ఒక సివిల్ వివాద కేసును ఎంచుకున్నారు. ప్రస్తుతం ఆ కేసు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. టూ టౌన్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఒక స్థలం విషయంలో ఐదుగురిపై అప్పట్లో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న అధికారి కొన్నాళ్ల క్రితం వరకు అదే స్టేషన్ పరిధిలోని ఒక డివిజన్‌కు ఉన్నతాధికారిగా కూడా పని చేశారు. అయితే, మూడు నెలల క్రితం స్థల వివాదంపై ఫిర్యాదు చేసిన టూ టౌన్ ప్రాంతానికి చెందిన వ్యక్తితోపాటు ఐదుగురు నిందితులలో ఒక నిందితుడిని స్టేషన్‌కు పిలిపించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఆ సమయంలో సదరు నిందితుడు స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలను పోలీసు అధికారులకు చూపించారు. కాగా, మూడు నెలల తర్వాత వన్‌టౌన్‌కు చెందిన వ్యక్తిని స్టేషన్‌కు పిలిపించి మంగళవారం అరెస్టు చేశారు. అనంతరం ఆ నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసు వివరాల ప్రొసీడింగ్స్ సరిగా లేవంటూ న్యాయమూర్తి తిప్పి పంపించారు. దీంతో మిగతా 2 లో ...

రూ.300 దినసరి వేతనం

- ఉపాధి హామీ పథకం ప్రతి అంశం లోనూ పురోగతి కనిపించాలి
- సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పురోగతి కనిపించాలని, సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మిగతా 2 లో ...

ఎగ్జిబిషన్‌లో భారీ అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ సితారసెంటర్‌లోని కశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్‌లో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈఘటన భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఎగ్జిబిషన్లో ఉన్న దుకాణాలు అగ్నికి ఆహుతైనవి. బుధవారం మధ్యాహ్నం సమయంలో ఓ దుకాణం నుంచి అగ్ని చెలరేగింది. ఓ మహిళ వంట చేసుకుంటున్నా ప్రమాదవశాత్తు గ్యాస్ స్టవ్ నుండి మంటలు వ్యాప్తి చెంది ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఆ మహిళ భ్రాంతులు చెంది బయటకి పరిగెత్తుకు రాగా లోపల ఉన్న సిలిండర్లు పేలి ఒక్కసారిగా మంటలు ఎగసి విపరీతమైన దట్టమైన పొగ, మంటలు వేడితో అక్కడ ఉన్నవారు భయభ్రాంతులై పరుగులు తీశారు . సేఫ్టీ తగినంతగా లేని కారణంగా, మంటలు చుట్టుపక్కల దుకాణాలకు వెంటనే కప్పేశాయి. మధ్యాహ్నం సమయం అవ్వడం వలన నిర్వాహకులు ఆ సమయంలో అక్కడ లేకపోవడం వలన వ్యాపారస్తులు తమ వస్తువులు కాపాడుకునేందుకు ప్రయత్నం చేసే అవకాశం కూడా లేకుండా పోవడంతో, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో, దాదాపు 13 దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు అగ్నిమాప సిబ్బందికి భవానిపురం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన భవానిపురం మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

నూతన కౌలు చట్టం తీసుకురావాలి

అమ్ముకోలేక మధ్య దళారులకు అమ్ముకొని నష్టపోయారన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు పంటరుణాలు ఇవ్వటం లేదని దీంతో అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పంటలు పండిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కౌలురైతుల పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే వెంటనే నూతన కౌలురైతుల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు తలారి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, కౌలురైతుల సంఘం నాయకులు గోగినేని రత్తయ్య, లంక నాగమల్లేశ్వరరావు, ఏ ఐ వై ఎఫ్ అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు సిద్దా బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలి

అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా , జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు జరిగే ముందు రోజు తేదీన ఏసీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఎన్నికల సామాగ్రి స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు తీసుకొని వాటిని పూర్తిగా పరిశీలించుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 8 గంటల సమయానికి ఓటింగ్ ప్రారంభించేలా పోలింగ్ కేంద్రాల వద్ద నిర్దేశించిన విధంగా అభ్యర్థుల వివరాలు ఇతర పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. పోలింగ్ సమయం ముగిసే నాటికి పోలింగ్ కేంద్రంలో ఉన్న వారందరికీ స్లిప్పులిచ్చి ఓటింగ్ కు అవకాశం కల్పించాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులు పూర్తిస్థాయిలో సీల్డ్ వేసి స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాలు సక్రమంగా పూర్తి చేసి ఏసీ కళాశాలలోని రిసెప్షన్ కేంద్రంలో భద్రంగా అందించాలన్నారు. సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించవలసిన విధులు, బ్యాలెట్ బాక్సులు ఓటింగ్‌కు సిద్ధం చేసే విధానం, సీల్డ్ వేసి విధానంపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్, వీడియో చిత్రాల ద్వారా సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

'రియల్‌గురు' లక్ష్యం...

పాతనేరస్తులే!

కమిషనరేట్‌లో రియల్ గురుగా చెలామణి అవుతున్న ఉన్నతాధికారి స్వీయ పర్యవేక్షణలో పోలీసులు బుధవారం కసరత్తు చేసి ఎట్టకేలకు నిందితుడిని మళ్లీ కోర్టులో హాజరుపరచగా, జడ్జి రిమాండ్ విధించారు. కమిషనరేట్‌లోని ఆ ఉన్నతాధికారి తన పరిధిలోని కేవలం సివిల్ వివాదాలనే ఎంచుకుని సంపాదనకు తెరలేపినా, పోలీసుశాఖలో ఏమాత్రం స్పందన లేకపోవడం గమనార్హం. కాగా, ఆ ఉన్నతాధికారి వ్యవహారశైలిపై కమిషనరేట్‌లోని పలువురు అధికారులు, సిబ్బంది తీవ్రస్థాయిలో చర్చించుకోవడం గమనార్హం.

రూ.300 దినసరి వేతనం

తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలం వారీగా, గ్రామపంచాయతీ వారీగా చేపడుతున్న పనులు, హాజరవుతున్న కూలీలు, సగటు వేతనం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ ఏడాది జనవరితో పోల్చితే ఫిబ్రవరి నాటికి కొన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో సగటు వేతనంలో పెరుగుదల కనిపించిందని, పథకం అమల్లో మిగిలిన మండలాలు, గ్రామపంచాయతీలు కూడా లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్రియాశీలంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

ఎంఎస్‌ఎంఈ సర్వేను వేగవంతం చేయాలి:

రాష్ట్ర పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, పారిశ్రామిక యూనిట్ల అవసరాలు, ఎంఎస్‌ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయన్నారు. ఇప్పటివరకు 28,816 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలినవాటి సర్వేను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రైతులకు సంజీవని వంటి పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)పై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌లో భారీ అగ్నిప్రమాదం

పోలీస్ సిబ్బంది, ఫైర్ ఇంజిన్ లతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడానికి దాదాపు రెండు గంటల్లో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. సంఘటన స్థలానికి పశ్చిమ ఎమ్మార్వో షేక్ ఇంతియాజ్ పాషా, పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ ఉమామహేశ్వరరావు, అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలించారు.

ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో

'విజ్ఞాన్' విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 2025 జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఆయన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్య సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 2025 జనవరి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన వై.విష్ణు కార్తీక్(99.45), ఆర్.శ్రీకాంత్(98.38), కె.విష్ణువర్ధన్(96.78), ఎస్.ప్రేమ్ కుమార్(96.33), ఏస్‌డీ అర్షాద్(96.29), బాషా(96.13), ఉమేష్ నారాయణ్(95.92), వి.కౌశిక్(93.47), గౌతం రెడ్డి(93.28), నాగ జస్వంత్(91.18), అవినాష్(91.08), ఉమేష్ చౌదరి(90.50), రిక్విత్(90.03) పర్సంటైల్‌తో ప్రభంజనం సృష్టించారని అన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జె.మోహన్ రావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఎస్ఆర్ విద్యార్థులు విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశంలో కెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీ జేఈఈ మెయిన్స్ 2025 మొదటి విడత పరీక్షలలో గుంటూరు ఎస్ఆర్ కాలేజీ విద్యార్థులు విజయభేరి మోగించారని జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గుంటూరులోని ఎస్ఆర్ కాలేజీ ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వల్లేల నాగ సిద్ధార్థ భౌతిక శాస్త్రంలో 100 పర్సంటైల్ సాధించటంతో పాటు మొత్తం మీద 99.97 పర్సంటేల్ సాధించి ఎస్ఆర్ కాలేజీ కీర్తి ప్రతిష్టతను జాతీయస్థాయిలో నిలబెట్టారని అన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్లు గోవర్ధన్ రెడ్డి, వెంకటరమణలు మాట్లాడుతూ కేవలం గుంటూరు బ్రాంచ్ నుంచి ఐదుగురు విద్యార్థులు 99 పైన పర్సంటైల్ సాధించారని చెప్పారు.. అదేవిధంగా 98 పర్సంటైల్ పైన పది మంది విద్యార్థులు, 95 పర్సంటైల్ పైన 50 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. తాడిపత్రి తేజస్ ఉద్భవరెడ్డి 99.83 పర్సంటైల్.. దేవగిరి కార్తీక్ సత్య సాయి కుమార్ రెడ్డి 99.37 పర్సంటైల్... కోలిశెట్టి సాయి భవాని సందీప్ 99.36 పర్సంటైల్.. కటకం నిఖిల్ 99.24 పర్సంటైల్... బోరుగడ్డ రాజీవ్ చరీఫ్ 99.14 పర్సంటైల్ సాధించారని అన్నారు. కోర్ డీన్ అరవింద్, జోనల్ మేనేజర్ పూర్ణచంద్రరావు, ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డిలు విద్యార్థులు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు అప్పిరెడ్డి, అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు ఎస్.నాగబాబు, మోహన్‌రావు రత్నకుమార్ పాల్గొన్నారు.

నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషన్ తరగతులు

విశాలాంధ్ర-విజయపురి సౌత్: విద్యార్థి దశ నుండే మానవతా విలువలు పాటించటం అలవర్చుకోవాలని శితి కందనందా స్వామీజీ అన్నారు. బుధవారం మండలంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ రామకృష్ణ సేవా సమితి కన్వీనర్ మెట్టు గోవిందరెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కందానంద స్వామిజి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేయాలన్నారు. విద్యతోపాటు సమాజ స్పృహ కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వామీజీ సమాధాన మిచ్చారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం క్వాలిఫైడ్ అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధనను అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక సక్రమంగా సరఫరా చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 06, 2025 తో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ముగిసిన గుండె మెడ, మున్నంగి, బొమ్మువానిపాలెం 14, 15 ఇసుక రీచ్ లలో నిల్వ ఉన్న 39,529 మెట్రిక్ టన్నుల ఇసుకను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ప్రజలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండెమెడ 2 ఓపెన్ ఇసుక రీచ్, బొమ్మువానిపాలెంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు వచ్చిన వెంటనే గతంలో నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం బిడ్డింగ్ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయాలన్నారు. గ్రామం పరిధిలో నోటిఫై చేసిన ఇసుక రీచ్ లో నుండి వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఎద్దుల బండ్లు పై ఇసుకను తీసుకు వెళ్లేందుకు అనుమతి ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి వెంకట సాయి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కె సీతారామిరెడ్డి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, తహశీల్దార్లు సిద్ధార్ద, డి సీతారామయ్య, ఆర్‌డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, రిజర్వ్ కన్జర్వేటీవ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

'ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్' యువతకు సువర్ణ అవకాశం : జేసీ భార్గవ్ తేజ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎక్స్ పీరియన్షియల్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా యువత చదువుతూ పాటు సామజిక రంగంలో సేవ చేసే అవకాశం రావడం మంచి పరిణామం అని జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అన్నారు. ఎక్స్ పీరియన్షియల్ లెర్నింగ్ కార్యక్రమం ఏర్పాట్లపై బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ వివిధ అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వ్యవసాయ, నాబార్డ్, లీడ్ బ్యాంకు, ఆరోగ్య, డీఆర్డీఏ డిపార్టుమెంట్లను ముందుగా మై భారత్ పోర్టల్ లో రిజిస్టర్ అయ్యి, వారి డిపార్ట్మెంట్స్ ద్వారా కనీసం 20 మంది యువతకు 120 గంటలు ఎక్స్ పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రాం అందుబాటులోకి తీసుకు రావాలని, ఆ అనుభవంతో మిగిలిన డిపార్ట్మెంట్స్ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేట్లు చూడాలని, గ్రామాలలో ఉన్న యువజన సంఘాలు యువత ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేట్లు చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమీక్షలో గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి, డిఎంఎచ్ డా. కె విజయ లక్ష్మి, డిఆర్‌డిఏ డైరెక్టర్ టి వి విజయ లక్ష్మి, డిప్యూటీ కమిషనర్ అఫ్ ట్రాన్స్పోర్ట్ కె శ్రీహరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ద్వారా ఏపీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో విదేశాలకు వలసలు పోకుండా తలెత్తుకు జీవంచేలా వెలుగులు నింపే సామర్థ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. గుంటూరులో శిఖర హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సీఎం చంద్రబాబునాయుడుని హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాసనసభ్యులతో కలిసి రావిపాటి సాయికృష్ణ స్వాగతం పలికారు. ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు.

సీఎం చంద్రబాబుకు ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలోని కాకాని రోడ్‌లో నూతన కిమ్స్ శిఖరా హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు విచ్చేసిన నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన అధికారి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం పెద్ద ఇటుకంపాడు గ్రామంలోని ఎంపీపీ ఉర్దూ పాఠశాలను బుధవారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎం.డి. ఖాసిం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల నమోదు, హాజరు పెంచాలని, గ్రామస్తుల సహకారంతో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని హెచ్ఎం నూర్జహాన్ కు సూచించారు. అనంతరం విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు.

లెదర్ పార్క్ స్థలం పరిశీలన

విశాలాంధ్ర-మాచర్ల: లెదర్ పార్క్ నిర్మాణం(ఎపిఐఐసి) కోసం మండలంలోని రాయవరం, కొత్తపల్లి గ్రామాలలో కేటాయించిన భూములను బుధవారం కొరియా దేశ నిపుణుల బృందం తోపాటు డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ అధికారి సుధాకర్, ఆర్డీవో వి.మురళి కృష్ణ, ఎం.ఆర్.ఓ బి.కిరణ్ కుమార్ హాజరై స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెదర్ పార్కు నిర్మాణం కోసం గతంలో రాయవరం సర్వే నెం.795/3లో 151 ఎకరాలు, కొత్తపల్లి గ్రామములో సర్వే నెం.67/5లో య.450 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. కేటాయించిన స్థలాలు ఆయా గ్రామాలకు, మండల హెడ్ క్వార్టర్కు ఉన్న దూరం, విద్యుత్, నీరు తోపాటు రోడ్డు కనెక్టివిటీ, నేషనల్ హైవే కి ఎంత దూరంలో ఉన్నదనే.. ఇలా పలు అంశాలను పరిశీలించి నివేదికను తయారు చేయనున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో డిటి బత్తుల వాణి, ఆర్ఐ, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : చెరుకుపల్లిలోని శ్రీ కామాక్షి ఐ కేర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాసుదేవరావు 150 మందికిపైగా పరీక్షించారు. వారిలో 40 మందికి శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ధారించారు. వారందరినీ చెరుకుపల్లిలోని ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి పంపనున్నట్లు తెలిపారు. చెన్నాయపాలెంలోని లైట్ హౌస్ మినిస్ట్రీస్‌కు చెందిన పాస్టర్ కొమ్ము రూబేనుతో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్ర కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పెదకాకాని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెదకాకాని సీపీఐ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్ రాజు అధ్యక్షత వహించగా కౌలు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పి.జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారన్నారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుంచి 90 శాతం రాయలసీమలో 60 శాతం ఉత్తరాంధ్రలో 75 శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతుందన్నారు. అన్ని పంటల్లోనూ అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయం అంటే కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. వాణిజ్య పంటలు ఆహార పంటలు అపరాలు, ఉద్యాన, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు బ్యాంకు రుణాలు అందటం లేదన్నారు. కనీసం కౌలు గుర్తు గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమాని సంతకం చేయాలని అధికారులు అడుగుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండటంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టటానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారన్నారు. కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకు తమ చెప్పు చేతల్లో ఉన్నవారికి బినామీ దారులుగా గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతుందన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగు అప్పు పెరిగి అప్పుల్లో కూరుకుపోయి అప్పు తీర్చే మార్గం లేక కౌలు రైతులు అతి చిన్న వయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ 8 నెలల కాలంలో 97 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వారిలో ఎక్కువ మంది కౌలు రైతులే ఉన్నారన్నారు. ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే ఉన్నారన్నారు. వ్యవసాయ సంక్షోభం నుంచి కౌలు రైతులను రక్షించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, అందుకు ఒక సమగ్రమైన కౌలు రైతుల చట్టం అవసరమని ప్రభుత్వాలు వెంటనే స్పందించి అర్హత కలిగిన వారికి కౌలు కార్డులు వెంటనే మంజూరు చేయాలని, పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించాలని, బ్యాంకుల్లో రైతుల ప్రమేయం లేకుండా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి), మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన దాచేపల్లి తహశీల్దార్ కుటుంబరావు

విశాలాంధ్ర-దాచేపల్లి: దాచేపల్లి తహశీల్దార్‌గా కుటుంబరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇటీవల దీర్ఘకాలిక సెలవు పెట్టారు. దీంతో పిడుగురాళ్ల తహశీల్దార్ మధుబాబు ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వ్యవహరించారు. తాజాగా కుటుంబరావు వచ్చి మళ్ళీ విధుల్లో చేరారు. ఆయన్ను సిబ్బంది అభినందించారు.

మితిమీరిన వేగంతో వాహనాలు నడపొద్దు

విశాలాంధ్ర-మంగళగిరి : ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు అతివేగంతో వెళుతున్న వారిని గమనించి మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ వారిని ఆపి హెచ్చరించారు. మంగళగిరి మండలం కాజా గ్రామ పరిధిలోని హాయ్ ల్యాండ్ రోడ్డు వద్ద నలుగురు యువకులు ఓ ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతున్న వారిని గమనించిన మంగళగిరి గ్రామీణ ఎస్ఐ వెంకట్ ఆపి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, రూ.2535లు జరిమానా విధించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా ద్విచక్ర వాహనంపై వెళ్ళటం వలన పక్క వారికి కూడా ఇబ్బందులు కలుగుతాయని అది గమనించుకొని ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వెళ్లాలని సూచించారు. అలాకాకుండా అతివేగంగా వెళ్తే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతాయని తద్వారా గాయాల పాలు అవడమే కాకుండా ఒక్కొక్కసారి తమ విలువైన ప్రాణాలు కూడా పోగొట్టుకోవడం జరుగుతుందని అన్నారు.

కేఎల్‌యూ అధ్యాపకుడికి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో దూరవిద్యా కేంద్రం, ఆన్‌లైన్ విద్యా విభాగంలో ఇన్‌స్ట్రక్షనల్ డిజైనర్‌గా పనిచేస్తున్న వీఎస్ మూర్తి వలివేటికి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డును ఇంటర్నేషనల్ మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్(ఐఎంఆర్ఎఫ్) అనే సంస్థ ఈ అవార్డును వీఎస్ మూర్తి వలివేటికి ప్రదానం చేసినట్లు వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఇటీవల విజయవాడలో జరిగిన అంతర్జాతీయ విద్యా దినోత్సవం(2025) సందర్భంగా ఐఎంఆర్ఎఫ్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ వారు అందజేయగా బుధవారం వర్సిటీ ప్రాంగణంలో అవార్డు గ్రహీత వీఎస్ మూర్తి వలివేటిని వర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర్ రావు, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, దూరవిద్యా కేంద్రం, ఆన్‌లైన్ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎంవీ నరేష్ తదితరులు అభినందించారు.

CHANGE OF NAME

I, **SHAIK ALLA BHAKSHU** (Old Name) S/o. **Shaik Sattar**, Resident of Door No.37-172, Flat No.305, Swagruha Nadimpalli Gardens, Rajiv Gandhi Nagar 2nd Line, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name from **SHAIK ALLA BHAKSHU** to **SHAIK NYAMATULLA** (New Name). Hereafter my name is known as **SHAIK NYAMATULLA** (New Name).

IN THE COURT OF V ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S.1337/2022

BETWEEN
Chenniboyina Siva Vishnu ... **Plaintiff**
Versus
T.Rajendra Naidu .... **Defendant**
To:
T.Rajendra Naidu @ Rajendra, S/o Peddi Raju, R/o Walnut Block, Plot No.511, Rain Tree Part, Nambur Village, Peda Kakani Mandal, Guntur District-522509.

WHEREAS the above named Plaintiff has filed a Suit against you, for recovery of money. You are hereby either appear in person or appear through an Advocate on **19-02-2025 at 10.30 A.M** in the above court, failing which you will be set exparte and the matter will be decided in your absence.
(By Order of the Hon'ble Court)

Smt. Kilaru Sarala Benarjee
Advocate, Vijayawada

నోటీసు ప్రకటన

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.333/2023

బిట్వీన్ :
కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్ - వాది
వర్సెస్
టు: రామావత్ బ్రహ్మానాయక్, రామావత్ బ్రహ్మానాయక్, తండ్రి. దాసు నాయక్,
సీతారాంపురం తండా గ్రామం, బొల్లాపల్లి మండలం,
పల్నాడు జిల్లా. - ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్ నందు ప్రతివాది లోను తీసుకోని బాకీ కట్టకుండా కాలయాపన చేయుచున్నందున సదరు బాకీ వసూలు నిమిత్తం వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు దావాను దాఖలు చేసుకొనినాడు. సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు అనేక సార్లు నోటీసులు పంపినను నీవు కావాలని బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా ఉంటున్నందున సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు శ్రీ కోర్టువారి ఆర్డర్ మేరకు ఈ పేపరు నందు ప్రకటించటమైనది. నీకు సదరు దావా విషయమై ఏమైనా అక్షేపణలు ఉన్నయెడల వాయిదా రోజున అనగా **ది.27-02-2025**న నీవు స్వయంగా కానీ లేదా వకీలుద్వారాగానీ పై తెలిపిన కోర్టునందు **ఉదయం 10.30గంటలకు** హాజరై నీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల నీయొక్క పరోక్షమందు సదరు దావాను విచారించి శ్రీ కోర్టువారు తీర్మానించుట జరుగునని ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా సదరు దావా విషయాన్ని నీకు తెలియ జేయటమైనది.
వాయిదా **27-02-2025**

మీసాల శ్రీనివాసరావు, అడ్వకేట్,
రైల్వేస్టేషన్ రోడ్, వినుకొండ
సెల్: **9491121163**

In the Court of the V Addl Civil Judge (Junior Division), Vijayawada
E.P. 203/2023 in O.S.1583I2019

Between :
Perla Subrahmanyam - **DHR**
V/s.
Patan Muneer Khan, S/o. Ismail Khan, D.No. 4-30-2/3, Flat No.B1, Swarna Apartments, Ithanagar, Tenali.

పై నెంబరు **E.P. లో JDRకు Rule 34 CPC Notice** నిమిత్తం **ది.24-02-2025కి** వాయిదా అయి ఉన్నది. కావున ఈ నెంబరు **JDRకు** ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల వాయిదా రోజు **ఉదయం 10-30గం॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

Beeram Subba Rao,
Advocate for DHR,
Vijayawada-3.

UCO BANK (భారత ప్రభుత్వరంగ సంస్థ)
మచిలీపట్నం బ్రాంచి, ఆర్‌కె గుడ్‌టైమ్స్ ప్రక్కన, రేవతి సెంటర్, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఏపి-521001, ఫోన్ : 08672-226444,
E-mail: machil@ucobank.co.in

బంగారు నగల వేలము బహిరంగ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారునగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను నిర్ణీత గడువులో చెల్లించి ఆభరణములను విడిపించుకొనలేదు. ఋణము చెల్లించవలసిన కాలము తీరినందున సదరు దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత(ల) ఖాతాలలో తనఖాపుంచబడిన బంగారునగలు ది.24-02-2025, సోమవారం సాయంత్రం గం॥ 4-30 ని॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ/ ఆన్‌లైన్/ ప్రైవేట్ వేలము ద్వారా విక్రయం జరుగును. నియమనిబంధనలు : 1) ఆసక్తిగల కొనుగోలుదారులు ఈ దిగువ పేర్కొనబడిన ధరావత్తు సొమ్ములను ది.24-02-2025న మధ్యాహ్నం 12.00 గం॥లకు ముందు చెల్లించవలెను, 2) ఏ కారణము తెలుపకనే వేలమును ఏ బిడ్‌నైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకునకు అధికారము కలదు, 3) బ్యాంకునకు వేలం విధానాన్ని/ టెండర్‌ను, సఫలీకృత బిడ్డర్‌ను ప్రకటించుటకు ముందు, ఎప్పుడైనను రద్దుచేయుటకు హక్కు / స్వేచ్ఛ కలదు, 4) ఒకవేళ వేలము అదే రోజున పూర్తి కానియెడల, సదరు వేలమును మరుసటి రోజులలో సదరు అదే నియమనిబంధనలతో నిర్వహించబడును, 5) ఒక వేళ ఖాతాదారుడు మరణించినచో వేలమును సంబంధించిన అన్ని షరతులు నామినీ/ చట్టబద్ధ వారసులకు వర్తించును. ఋణగ్రహీతలు అసలుతో నేటి వరకు వర్తించు వడ్డీ మరియు ఇతర ఖర్చులు వేలమునకు ముందు చెల్లించవలెనని గమనించగలరు. అట్లు విఫలమైనచో తనఖాపుంచబడిన బంగారు నగలను విక్రయించబడును మరియు ఏమైనా బకాయి మిగిలి ఉంటే వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చట్టరీత్యా వసూలు చేయబడును. ఏవిధమైన విచారణలు మరియు నియమనిబంధనలకు బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చును.

ఖాతాదారుని పేరు మరియు అడ్రస్సు	లోన్ అకౌంట్ నెంబరు	మొత్తం గ్రాములలో	ధరావత్తు సొమ్ము రూ.
శ్రీ పాగిరి రమేష్	22710610123553	10.00	10,000/-
శ్రీ నంగిగడ్డ జహంగీర్	22710610136867	20.80	10,000/-
శ్రీ కోసూరి గురు ప్రసాద్	22710610109700	22.70	10,000/-

తేది : 12-02-2025, స్థలం : మచిలీపట్నం సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, మచిలీపట్నం బ్రాంచి.

ఆలపాటి గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తాడేపల్లిలోని ముగ్గురోడ్ స్కూల్, రవీంద్ర భారతి స్కూల్, మున్సిపల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, భగవాన్ స్కూల్, అలహాబాద్ బ్యాంక్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ స్టూడెంట్ లీడర్‌గా కష్టపడి చదివిపైకి వచ్చిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు 1పై వేసి ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, కేళి వెంకటేశ్వరరావు, ఇట్టా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండ టీడీపీ

విశాలాంధ్ర-తాడికొండ : గిరిజనుల అభివృద్ధికి టీడీపీ అండగా నిలిచిందని టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజనులను వాడుకొని వదిలి వేసిందని ఆరోపించారు. గిరిజనుల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం ఏనాడు పాటుపడలేదన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నీచ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

ఆచార్యులు శ్రీల ప్రభుపదులకు విశ్వగురువుగా బిరుదు

విశాలాంధ్ర-తాడేపల్లి : భారతదేశంలో ఎంతో పేరుగలిగిన సనాతన ధార్మిక సంస్థ అఖడా, ఈ కుంభమేలా సమయంలో అఖడా గురువులు ఇస్కాన్ హరే కృష్ణ మూమెంట్ వ్యవస్థాపకాచార్యులు శ్రీల ప్రభుపదుల వారికి విశ్వగురువుగా బిరుదు ప్రదానం చేసారు. బెంగుళూరు ఇస్కాన్ అధ్యక్షులు మధు పండిత దాస ఉపాధ్యక్షులు చంచలపతి దాస వారికి రాత ప్రతిని అందించారు. హరే కృష్ణ మూమెంట్, అక్షయ పాత్ర రీజినల్ ప్రెసిడెంట్ వంశీధర దాస ఇది ఎంతో సంతోషకరమైన సన్నివేశం అని, శ్రీల ప్రభుపదుల వారు మన సనాతన ధర్మానికి, ఈ ప్రపంచానికి ఎంతో గొప్ప సేవ చేశారని వారి సేవలను ఎప్పటికి మరిచిపోలేమని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన బెంగుళూరు ఇస్కాన్ ప్రెసిడెంట్ మధు పండిత దాస, వైస్ ప్రెసిడెంట్ చంచల పతి దాసకు ధన్యవాదాలు తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-తుళ్లూరు : బాల్య వివాహాలు అనర్ధదాయకమని వక్తలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుళ్లూరు, రాయపూడి జెడ్పీ హైస్కూల్‌లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్-క్రాఫ్, ఫిరంగిపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమం, వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు, మందడం ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వై.శ్రీలత, కె.శీతారావమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని కోరారు. కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకట్, సిబ్బంది జయరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయవాడలో నిరసన సభ

విశాలాంధ్ర-దాచేపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిరసన సభ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు కోలా నవజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్షాలు, హక్కుల సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన సభ జరుగుతుందని పేర్కొన్నారు. అడవులను కార్పొరేట్లకు అప్పగించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలపై మారణకాండను ఆపాలని, కగార్ ఆపరేషన్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వీటన్నింటినీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఐక్య ఉద్యమంతో ఓడిద్దామని వామపక్షాలు, హక్కుల సంఘాలను కోరారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతులందరూ తప్పనిసరిగా తాము సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి చెప్పారు. మండలంలోని గోవిందపురం, కమ్మవారిపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు కావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని ఫార్మర్ ఐడీ వచ్చిన వారికి మాత్రమే సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందజేయడంతో పాటు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎం శివకుమారి మాట్లాడుతూ శనగలో కాంప్లెక్స్ ఎరువుల బదులుగా యూరియా, ఎంవోపీ వాడడం వలన అధిక దిగుబడులతో పాటు గింజ నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అనంతరం రబీలో వేసిన కంది, శనగ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి టి శ్రీలత, ఏఈవో శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

16న పవర్ లిఫ్టింగ్ పోటీలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 16వ తేదీన గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుమ్మడి పుల్లేశ్వర రావు మెమోరియల్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ (మెన్ అండ్ ఉమెన్) ఛాంపియన్ షిప్-2025 పోటీలను మంగళగిరిలోని వైష్ణవి కళ్యాణమండపంలో నిర్వహించబడునని జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర రావులు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని సంయుక్తంగా బుధవారం మంగళగిరి జిమ్‌సెంటర్‌లో తెలిపారు. ఈ పోటీలను మాస్టర్ జిమ్ మంగళగిరి, గుమ్మడి పుల్లేశ్వరావు కుమారుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుం దని చెప్పారు. గుమ్మడి పుల్లేశ్వరరావు గత 40 సంవత్సరాలుగా గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు తమ సేవలు అందించి గుంటూరు జిల్లాలో రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో అనేక మంది క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ పోటీలకు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు 16న ఉదయం 7 గంటలకల్లా బాడీ వెయిటింగ్ తీసుకొనబడునని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా వారి వయసు ధ్రువీకరణ పత్రములు తీసుకొని రావాలన్నారు. గుంటూరు జిల్లా అసోసియేషన్ కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ పాతకోటి భాస్కరరావు పాల్గొన్నారు.

16న 'ఆంధ్రలో ఆర్థిక సంక్షోభం'పై చర్చాగోష్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు 'ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడం ఎలా' అనే అంశంపై ప్రముఖ ఆర్థిక నిపుణులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పివి. రమేష్‌తో ముఖాముఖి కార్యక్రమాన్ని గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో నిర్వహిస్తున్నట్లుగా జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడటం, పలు దేశాలలో సలహాదారుడిగా కృషి చేసిన డాక్టర్ రమేష్ అనుభవాలను పంచుకోవడానికి అభివృద్ధి కాముకులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు పాల్గొనాలన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీయటానికి ఎగ్జిబిషన్లు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక పొన్నూరు రోడ్డులోని జవహర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్‌పర్సన్ డాక్టర్ షమా సుల్తానా బుధవారం సందర్శించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను ఆమె ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల కృషిని డాక్టర్ షమా సుల్తాన అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కోవిడ్ ఫైటర్స్ అల్లాభక్షు అండ్ టీమ్, హోప్‌విన్ హాస్పిటల్స్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పొన్నూరులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం చింతలపూడి, కసుకర్రు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న పంటలో దాసరి వెన్ను బయటికి వచ్చే టైంలో కండె పైన పీచు కూడా వెంటనే వస్తుందని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ వెంకట రామయ్య తెలిపారు. పీసు రావడం మొదలైన వెంటనే యూరియా 50 కిలోలు పొటాష్ 25 కిలోలు ఒక ఎకరానికి కలిపి మొక్క మొదల దగ్గర వేయవలెను. దీనివలన కండె పరిమాణం పెరిగి ఎక్కువ వరసలు వస్తాయని చెప్పారు.

మాచర్లలో ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-మాచర్ల: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నాగులవరం, కారంపూడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల సహకారంతో బుధవారం రామప్ప ఆలయంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు సుధాకర్, ఉదయలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్సతో మంచి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆయుర్వేదం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. లక్షల రూపాయలు వెచ్చించినా తగ్గని పలు వ్యాధులకు ఆయుర్వేదం మందులతో ఆరోగ్యవంతులుగా మారవచ్చని వారు సూచించారు. క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆయుర్వేదం ఆరోగ్యవంతుని ఆరోగ్యాన్ని కాపాడుతూ రోగములను కూడా నివృత్తి చేస్తుందని అన్నారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజ ఆదేశానుసారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ను నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బవనాసి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం, బచ్చు రాజ్ కుమార్, ఆర్‌ఎస్ చుండూరు సత్యనారాయణ, దేవాలయ నిర్వాహకులు కంభంపాటి ఎలమంద, కండె శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాలో జీవీ పుణ్య స్నానాలు



విశాలాంధ్ర-వినుకొండ : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు హాజరై, పుణ్య స్నానాలు ఆచరించారు.

8న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో మార్చి 8వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు వినుకొండ లోక్ అదాలత్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి ఎం. మహతి తెలిపారు. రాజీపడదగిన కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. కక్షిదారులు మండల న్యాయ సేవాధికార సంస్థ, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును నేరుగా సంప్రదించాలని తెలిపారు.

కళాకారులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర, తెనాలి : స్థానిక బుర్రిపాలెంరోడ్డులో ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్, రోటరీక్లబ్ తెనాలి వైకుంఠపురం, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బీసీ కాలనీలోని కళాకారుల సంఘం భవనంలో రంగస్థల కళాకారులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన అనుబంధ సంస్థ బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం, గుడవల్లిలోని డాక్టర్ కొమ్మారెడ్డి రాజారామ్ మోహన్‌రావు నేత్రవైద్య కేంద్రానికి చెందిన సిబ్బంది నేత్ర పరీక్షలు చేశారు. సుమారు 200 మంది ఈ శిబిరంలో తమ నేత్రాలను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆంధ్రప్రదేశ్ కో-ఆర్డినేటర్ వి. వెంకట్, నవీన్, రంజిత్, సుచిత్ర, కళాకారుసంఘ గౌరవ అధ్యక్షుడు ఆరాధ్యుల కోటేశ్వరరావు, అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి, కార్యనిర్వాహక అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల ఆదినారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి మేరిగె రామలింగేశ్వరరావు, కోశాధికారి దీపాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్యకు ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలిలో శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్-1 నుంచి అత్యధిక పర్సంటైల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి.తిరుపతిరావు తెలిపారు. వై.వంశీ ఆదిత్య 99.20%, ఐ. శివశంకర్ 97.75%, కె.యశ్వంత్ 96.01%, యస్‌డి.సమీర్ 94.52%, బి.శివకృష్ణ 93.86% సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా కాలేజ్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ బి.తిరుపతిరావు మాట్లాడుతూ అత్తోట గ్రామానికి చెందిన వై.వంశీ ఆదిత్య ఇంతటి ఘనవిజయం సాధించినందుకు ఎ.ఓ. వెంకట రాముడు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ఆర్‌పిఎఫ్ తెనాలి అధ్యక్షుడిగా తన్నీరు శివశంకర్



విశాలాంధ్ర, తెనాలి : జాతీయ స్థాయిలో జాతి సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకై పాటు పడుతున్న రాయల్ పీపుల్స్ (ఆర్‌పి ఎఫ్) తెనాలి నియోజకవర్గ అధ్య క్షుడిగా తన్నీరు శివశంకర్ నియమి స్తున్నట్లు ఫ్రంట్ వ్యవస్థాపక అధ్య క్షులు తిరుమలశెట్టిరెడ్డి శేఖర్ రాయల్ నియామక పత్రాన్ని ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన రైతు వర్తక వాణిజ్య రంగాల వారికి సహాయ సహకారాలు అందించాలని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కృషి చేయాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కోసూరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబ సభ్యులకు పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కన్వీన ర్ తాడ్డిని తాడిశెట్టి నరేష్ మండల అధ్యక్షుడు వింగమనేని రామ లింగేశ్వరరావు కార్యదర్శి ఎంఎస్ఎస్మూర్తి,విఆర్ ఓఎం నవీన్ రెడ్డి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

బాలికల వాలీబాల్ పోటీల్లో పెదముత్తేవి హైస్కూల్‌కు రెండో స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి: అవనిగడ్డలో మంగళవారం జరిగిన బాలికల సెంట్రల్ జోన్(కృష్ణా జిల్లా స్థాయి) పోటీలలో వాలీబాల్ విభాగంలో మొవ్వ మండలం పెదముత్తేవిఎస్ ఎల్ ఎస్ వి వి ఎస్ ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థినులు ద్వితీయ స్థానం సాధించారు. క్రీడాకారిణులను, పిఈటి లీలామోహనవర్మలను కరస్పాండెంట్ ముత్తేవి గౌరకృష్ణ స్వామీజీ, ప్రధానోపా ధ్యాయురాలు కే.మాధవి అభినంది స్తూ మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

ముగిసిన వేణుగోపాలుని కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి: మహాకవి క్షేత్రయ్య ఆరాధ్య దైవమైన శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న దేవే రులకల్యాణోత్సవాలు బుధవారంతో ముగి శాయి. ఈ సందర్భంగా నిత్య హోమం, బలిహరణ, చతుర్ద కలశ స్నపన, వసంతోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి సుబ్బారావు పర్యవేక్షణలో అర్చక స్వాములు దీవి సీతారామ హనుమాన్, దీవి వంశీ మోహన్.రుత్విక్కులకు సహకరించారు.

లక్ష్మీపురంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-తిరువూరు:లక్ష్మీపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి పద్మ పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.పాఠశాల విద్యార్థులకు ప్రస్తుతం వ్యవసాయ శాఖ రైతులకు జారీ చేసే విశిష్ట గుర్తింపు సంఖ్య , పంటలను ఆశించే తెగుళ్ళు, పురుగుల, నీటి యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఉద్యాన అధికారి సోహేల్ అహ్మద్, అక్బర్ భా షా, లక్ష్మీపురం గ్రామ ఉద్యాన సహాయకులు, స్థానిక పాఠ శాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

ఈ-చలానాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర- తిరువూరు: సుంకర వీరభద్రరావు భవన్‌లో బుధవారం ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ 16వ మహాసభ జరిగింది.ఈ మహాసభలో ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులను యూనియన్ కమిటీలు కార్యనిర్వహణ కోసం ఎన్నుకోగా ప్రెసిడెంట్‌గా ఎస్కే హసన్,గౌరవ అధ్యక్షులుగా ఆర్‌వి రామారావు,వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్కే రఫీ, సెక్రెటరీగా పల్లపు మురళి, ట్రెజరీగా కె రాంబాబు, సహాయ కార్యదర్శిగా ఎం నాగ రాజు ఎన్నికోవటం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయుసీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ కే హసన్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన రవాణా చట్టం ద్వారా ఈ చలనాలు భారీగా పెంచారన్నారు. ఇన్సూరెన్స్,వెహికల్స్ కండిషన్ సర్టిఫికెట్‌కు నెలకు రూ.5 నుంచి రూ.6 వేల వరకూ ఖర్చు అవుతుందన్నారు. భారతన్యాయ సంహిత చట్టం లోని 106(1)(2) సెక్షన్లు అత్యంత

ప్రమాదకరమైనవని తెలిపారు. ప్రమాదం జరిగితే లక్షల రూపాయల జరిమా నాలు, జైలు శిక్ష విధిస్తారని తెలిపారు.ఇ-చలానాలు రద్దు చేసి,అధిక జరిమానాలు తగ్గించాలని డిమాండ్ చేశారు.భారత్ న్యాయ సంహిత చట్టంలోని 106(1).(2) సెక్షన్లు రద్దు చేయాలన్నారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని కోరారు.కార్మికులకు పిఎఫ్,ఇఎస్ఐ,బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి ఎస్కే నాగుల్ మీరా, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్,కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షు డు మేకల డేవిడ్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే సుభాని,సీపీఐ టౌన్ కమిటీ సభ్యులు పాలకుర్తి మస్తాన్,బాణాల అశోక్, అయినాల ముత్తయ్య, కన్నయ్య ,మేడేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - బంటుమిల్లి : కృష్ణా ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుందా మంటూ పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్ర సాద్ బుధవారం పట్టభద్రులకు వివరిస్తూ ఎన్నికల ప్రచారన్ని నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు .బంటుమిల్లి గ్రామంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్టూడెంట్ లీడర్‌గా కష్టపడి చదివి పైకి వచ్చిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు గ్రాడ్యుయేట్స్ సమస్యలు తెలుసునని, ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చట్టసభలలో ఎంతో పట్టుదలతో కృషి చేస్తారని అన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి భారీ మెజార్టీతో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను పట్టభద్రులు అందరూ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏ.ఎన్.యు సైకాలజీ బోర్డు సభ్యుడిగా ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సైకాలజీ పీజీ కోర్సుల బోర్డు ఆఫ్ స్టడీస్ మెంబర్ గా ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్త, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రసాద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు ఉత్తర్వులు జారీ చేశారు. సైకాలజీ బోర్డు మెంబర్ గా ప్రసాద్ బాబు రెండేళ్ల పాటు పదవిలో కొన సాగుతారు. సైకాలజీ పీజీ కోర్సు లకు సంబంధించిన సిలబస్ రూపకల్పన, పరీక్షల నిర్వహ ణ, ఇతర విధి విధానాలు, యూనివర్సిటీలో సైకాలజీ విభా గాన్ని పటిష్ట పరచటం, స దస్సుల నిర్వ హణ మొదలైన అంశాలు బి ఓ ఎస్ సూచనలకు అనుగుణంగా యూనివర్సిటీ నిర్వ హిస్తుంది. సైకాలజీ విభాగంలో ప్రసాద్ బాబుకు ఉన్న విశేష అను భవాన్ని పురస్కరించుకొని ఆయనను ఈ పదవిలో నియ మించినట్లు పేర్కొన్నారు. మనో వికాస మార్గదర్శ కత్వం, మనస్తత్వ విశ్లేషణ రంగాల లో ప్రముఖుడుగా పేరుపొందిన ప్రసాద్ బాబు సైకాలజీ పై 60 కి పైగా పుస్తకాలు రచించారు. ఉమ్మడి తెలుగు అకాడమీకి 25 కు పైగా పుస్తకాలు సైకాలజీ గురించిన వివిధ అంశా లపై రచించారు. ఇగ్నో, బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తదితర అనేక విశ్వవిద్యాలయాలకు ప్రసాద్ బాబు పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ రచించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ప్రచురిస్తున్న కామన్ కోర్ బీఈడీ పాఠ్య పుస్తకాలకు సంపాదక మండలి సభ్యుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రసాద్ బాబు నియామకం పట్ల పలువురు సైకాలజిస్టులు, విద్యావేత్తలు తమ హర్షం ప్రకటించారు.

విద్యుత్‌శాఖ ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో విద్యుత్ శాఖ బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించి సర్వీసు లను పరిశీలించారు. మొవ్వ అయ్యంకి, కోసూరు, కాజ సబ్ స్టేషన్ పరిధిలో గల 2,898 సర్వీసులను తనిఖీలు చేసి 200 సర్వీస్ లో అదనపులోడు వినియోగంపైజరిమానాలు విధించారు. ఇదేవిషయన్నిఎలక్ట్రికల్ఏ.ఈ.కె.వి. రమేష్.బాబు, ఎల్. ఐ.ఇడి. శ్రీహరి (కూచిపూడి) డి.బెనర్జీ (మొవ్వ) వెల్లడించారు. మచిలీపట్నం డి ఈ జి గోవిందరావు, విజిలెన్స్ డి ఈ సిహెచ్ వాసు పర్యవేక్షణలో పామర్రు, మచిలీపట్నం అర్బన్, మచిలీపట్నం రూరల్,పెడన ఏ.డి.ఈ.లు, జిల్లాలోని పలువురు ఏ.ఈ.లు, ఎల్. ఐ.లు, ఎల్.ఎం.లు సిబ్బంది 39 బృందాలు మండ లంలోని 21 గ్రామాల్లోని పలు డొమెస్టిక్, కమర్షియల్ సర్వీసులను తనిఖీలు నిర్వహించి 6,01,200 రూపాయలను జరిమానా విధించారని తెలిపారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల యందు దివిస్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మంగళవారం బీఫార్మసీ ఆఖరి సంవత్సర విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో భాగంగా మొదటి దశలో రాత పరీక్షను రెండవ దశలో టెక్నికల్ ఇంటర్వ్యూ ను నిర్వహించారు. కళాశాల విద్యార్థులు దాదాపు 20 మందికి పైగా ఈ రెండు రౌండ్స్ లో విజయం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ లక్ష్మణరావు తెలిపారు. విద్యార్థులకు ప్రొడ క్షన్ మరియు క్వాలిటీ ఎస్యురెన్స్ మరియు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో శిక్షణ ఇచ్చి తగిన పోస్టుకు ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణ్ రావు మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి ఎస్కే నాగుల్ మీరావలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ లలో ఉద్యోగం సాధించిన విద్యార్థులకు కళాశాల వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగిసిన తిరుపతమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట సత్తుపల్లి రోడ్డులోని శ్రీ గోపరాజు సమేత తిరుపతమ్మ దేవ స్థానంలో మంగళవారం నిర్వహించిన కల్యాణోత్స వాలు ముగిశాయి. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారి కళ్యాణానికి హాజరయ్యారు. విస్సన్నపేట పోలీసులు పెద్దఎత్తున సత్తుపల్లి రోడ్డులో బందోబస్తు నిర్వహించా రు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ప్రత్యేకపూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది.

శ్రీవేణుగోపాల స్వామి మాస కళ్యాణం



విశాలాంధ్ర-గంపలగూడెం: రెండు తెలుగు రాష్ట్రా ల్లో ప్రసిద్ధిగాంచిన ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరు నగరి. గోపాలా చార్యులు వేదమంత్రాలతో, 14 మంది దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారికి కన్యాదానం చేయగా, వైభవంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు.

గోల్డెన్ జూబ్లీ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ ఇంజనీరింగ్, మెడికల్, డెంటల్, ఫార్మసీ, డిగ్రీ, స్కూల్స్ వంటి 18 విద్యాసంస్థలను స్థాపించి రం 50 సంవత్సరాలు పూర్తి చేసుకొని గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా స్థానిక స్కాప్స్ యుటోరియం అనే శీర్షికతో మార్చి 12, 13 వ తేదీలతో రెండురోజులపాటం క్రీడా మరియు సాంస్కృతిక విభాగాలలో పోటీలను నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాలను సిద్ధార్థ అకాడమీ సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు, కోశా ధికారి సూరిరెడ్డి వెంకటేశ్వరరావు , ఎడ్మినిస్ట్రేటివ్ ఎడ్వైజర్ ఎల్కే మోహనరావు , కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఆచంటి సునీత, సాంస్కృతిక విభాగాధిపతి శారదా మృణాళిని, త్రివేణి, క్రీడా విభాగాధిపతి ఏపీఎస్ రవి సాయినాథ్, ఎల్. వినయశేఖర్ విడుదల చేశారు. విజేతలకు లక్ష రూపాయిల బహుమతులు అందజేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచంటి సునీత తెలియజేసారు.

టిడ్కో కాలనీలో చెత్త తొలగింపు అభినందనీయం

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణలోని టడ్కో కాలనీలో పేరిగిపోతున్న చెత్తను తొలగించడానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి పట్టణధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అభినందనలను తెలిపారు. బుధవారం స్థానిక టిడ్కో కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమం చేసి ఆ సమస్యలను మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేయడంతో స్పందించి వెంటనే చెత్తను తొలించినందుకు బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్‌కె ప్రతేక ధన్యవాదలను తెలిపారు. బిజెపి మోర్చా నాయకురాలు బోనం గోపిక, నాయకులు లంక రాంబాబు, రిట, చరణ్, టిడ్కో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో పర్యతనేని వర్ధంతి

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియం నిర్మాణంలో పర్వతనేని జగన్‌మోహన్‌రావు చేసిన కృషి మర్చిపోలేదని కమిటీ ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శులు యలవర్తి శ్రీనివాసరావు, కిలారపు రంగప్రసాద్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పర్వతనేని జగన్‌మోహనరావు 20వ వర్ధంతిని పురస్కరించుకుని అయన విగ్రహానిక పూలమాల వేసి నివాళులర్పించారు. సభ్యులు పర్వతనేని ఆనంద్, స్టేడియం మేనేజర్, కోచేలు, సిబ్బంది, పాల్గొన్నారు.

కళాకారులకు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం రాత్రి స్థానిక అర్యవైశ్యా కల్యాణ మండపంలో ఘంటా సాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతిని పురష్కరించుకుని ప్రతేకంగా సంగీత విభావరి నిర్వహించారు. ఈ సంగీత విభావరిలో ప్రముఖ గాయని గాయకులు ఎ.సునీత, భానుమతి, మానస, టేకి నాగరాజు, శనగపాటి నాగేశ్వరరావు, ఆర్టీసీ శ్రీనివాసరావులు పాడిన పాటలు ప్రేక్షకులను అలరించారు. అనతరం 20 మంది కళాకారులకు నెల వారి అందించే రూ.1000 పింఛనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సమాఖ్య అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ, కర్యదర్శి పి.ఎస్.బాబు సభ్యులు పాత శ్యాము, లోయ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని సూర్యారావుపేట సెక్షన్, మాచవరం సబ్ స్టేషన్, 11 కెవి మాచవరం ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతులు, సర్దుబాటు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏఈ బి వెంకట్రావు బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు. అసౌకర్యానికి ఆయా ప్రాంతాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

నకిలీ ఎరువుల కథ కంచికేనా...?

నెలలు గడుస్తున్నా...చర్యలు శూన్యం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో వెలుగుచూసిన నకిలీ ఎరువుల తయారీ విషయమై విచారణ, నిందితులపై చర్యలకు అధికారులు నీళ్లొదిలారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...గత ఏడాది డిసెంబరులో ఒక మామిడి తోటలో రహస్యంగా నకిలీ ఎరువులు తయారు చేసి, వాటిని గ్రోమోర్ వంటి బ్రాండెడ్ ఎరువుల సంచుల్లోకి నింపుతున్న ముఠాను రైతులు గుర్తించారు. సదరు ముఠా ఆ సందర్భంలో తమ గుట్టు బయటపెట్టే ప్రయత్నం చేస్తున్న తమపై దౌర్జన్యం చేసేందుకు సైతం వెనుకాడలేదని, గ్రామ సర్పంచి, మరికొందరు రైతులు అక్కడికి రావటంతో తాము తయారు చేస్తున్న సరకును వదలి పరారయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత నకిలీ ఎరువులను వ్యవసాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకుని, పరీక్షలకు పంపి ఇవి నకిలీవనే విషయం శాస్త్రీయ నిర్ధారణ చేయించి, నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇటు రైతులు తమ గ్రామంలో జరుగుతున్న వ్యవహారంపై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు. ఇంతటితో కథ ముగిసిందనే వాదన వినిపిస్తోంది. తెల్లదేవరపల్లి గ్రామ రైతులు పోలీసులకు చేసిన ఫిర్యాదు నమోదుకు నోచుకోలేదని తెలుస్తోంది. వ్యవసాయశాఖ అధికారులు రైతుల ఒత్తిడితో నకిలీ ఎరువులను పరీక్షకు పంపినా, నేటి వరకు ఇందుకు సంబంధించిన వివరాలు రహస్యంగానే ఉంచారు. మరోవైపు నకిలీ ఎరువుల తయారీ ముఠాలోని కొందరు వ్యక్తులు గతంలో పలుమార్లు ఇదే పనులకు పాల్పడుతూ పలుచోట్ల పోలీసులకు పట్టుబడిన పాత నిందితులే కావటం, వారిని రైతులు గుర్తించి అధికారులకు తెలిపినా కనీస చర్యలు లేవు. ఇదే పనిని సదరు ముఠా మరో ప్రాంతంలో తిరిగి ప్రారంభించి, తమ కార్యకలాపాలు యధేచ్ఛగా సాగిస్తోందనే తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు విమర్శలు చేస్తున్నా, పట్టించుకున్నవారు లేరు. ఈ విషయమై తెల్లదేవరపల్లి గ్రామంలో విచారించగా, గ్రామ సర్పంచి రాయల నాగరాణి మాట్లాడుతూ, నిందితులపై చర్యలు తీసుకోని విషయమై పోలీసులను విచారించగా, ఉన్నతాధికారుల పరిధిలో ఉందంటూ తప్పించుకుంటున్నట్లు వాపోయారు. పట్టుబడిన ఎరువుల పరీక్షలకు సంబంధించిన వివరాలపై వ్యవసాయశాఖ అధికారులను విచారించగా, అవి నకిలీ ఎరువులుగా నిర్ధారణ జరిగినట్లు తెలిపారు. ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాజకీయపార్టీల నేతలు నిందితులను కాపాడేందుకు అధికారుల వద్ద చక్రం తిప్పుతున్నారని మరికొందరు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీలతో రైతు కుటుంబాలను నట్టేట ముంచుతున్నవారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కూడేరులో శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి ఉత్సవం

విశాలాంధ్ర -పమిడిముక్కల: కూడేరులో కావూరి వారి ఇలవేల్పు శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి ఉత్సవ వేడుకలలో కావూరి వారి ఆడపడుచులు సందడే సందడి. రెండవ రోజైన బుధవారం కూడేరులో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన కావూరి వారి ఆడపడుచులు బంధువులతో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి ట్రస్టు సభ్యుల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ వేడుకలలో భాగంగా అక్కల ముత్తెదువుల వేడుకలు అత్యంత

ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఆ వంశీయుల కోడళ్ళు కొనసాగించిన పూజా కార్యక్రమంతో మందిర ప్రాంగణం కళకళలాడింది. ఆడపడుచులకు చేసిన పూజా కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా లలిత పారాయణ చేస్తూ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారికి అష్టోత్తర సహస్త్రనామాలతో కుంకుమ పూజ నిర్వహించారు. గ్రామస్తులు సైతం అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా తమిళనాడు ఒరిస్సా కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా ఆ వంశీయులు తరలివచ్చారు.

బాలికల కబడ్డీ పోటీల్లో వెంట్రప్రగడకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు సెంట్రల్ జోన్ జూనియర్ కబడ్డీ బాలికల విభాగంలో ప్రథమ స్థానం పొందినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర హరి కిషోర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల కృష్ణాజిల్లాలో అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సెంట్రల్ జోన్ జూనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో వెంట్రప్రగడ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికల విభాగం ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర పెదపారుపూడి: మండలంలోని నాగాపురం గ్రామానికి చెందిన బండి నవీన్ కుమార్ కు రూ60, 000లు, అలాగే జువ్వనపూడి గ్రామానికి చెందిన మరో వ్యక్తికి రూ30,000లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజ చేతులు మీదుగా పంపిణీ చేసినట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగదేశీ విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృతి

విశాలాంధ్ర -గంపలగూడెం: గంపలగూడెం మండలంలోని అనుములంక గ్రామంలో ఓ పౌల్ట్రీఫామ్ లో సుమారు 12వేల కోళ్లు మృతి. గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఈ వ్యాధి మండలంలోని అనుము లంక గ్రామంలో రావడంతో భారీగా కోళ్లు మృత్యువాతకు గురవుతున్నాయి. దీనితో పౌల్ట్రీ యజమానులు స్థానిక వెటర్నరీ వైద్యులను సంప్రదించారు. దీనిపై వారు ఉన్నతాధికారులకు విషయం తెలియజేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కారణంగా లక్షలాది కోళ్లు చనిపోయిన సంఘటన చోటు చేసుకుంటున్నాయి. మృతి చెందిన కోళ్లను పూడ్చివేయాలని అధికారులు పౌల్ట్రీ యజమానులకు సూచించారు. లక్షలాది రూపాయల వ్యయంతో పౌల్ట్రీ ఫారాలను ఏర్పాటు చేసి కోళ్లను పెంచుతుంటే కళ్ళముందే కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ యజమాను లు దిక్కు తోచని స్థితిలో

కొట్టుమిట్టాడుతున్నారు .కాగ మాంసం ప్రియులు కొంతకాలం చికెన్, మరియు కోడిగుడ్లకు దూరంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

కరకట్టల పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: దివిసీమలోని కృష్ణానది కరకట్ట ల పటిష్టతకు సత్వరమే చర్యలు తీసుకోవాలని యువ నేత బడే గౌతమ్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత సంభవించిన కృష్ణానది వరదల సమయంలో దివిసీమలోని లంక గ్రామాల ప్రజలు సర్వస్వం కోల్పోయిన సంగతి అందరికీ తెలిసిందే ఆ సమయంలో దివిసీమ ప్రాంతంలో కృష్ణా నది కరకట్ట ఏ సమయంలో ఎక్కడ తెగిపోతుందో అని దివిసీమ ప్రాంత ప్రజలు వరద తగ్గుముఖం పట్టే వరకు కళ్ళు కాయలు కాసేలా నిద్రలేని రాత్రులు గడిపారు. అటు

వంటి ఉధృత స్థాయిలో కృష్ణా నదికి మరొక్క సారి వరదలు సంభ విస్తే బలహీనంగా ఉన్న కరకట్ట ల వలన దివిసీమ ముఖచిత్రమే మారిపోయే ప్ర మాదం పొంచి ఉందని అన్నారు. వరదల సమయంలో పటిష్టత చేయడం కోసం వెంటనే చర్యలు చేపడుతుందని ప్రజలకు హామీ ఇవ్వటమే కాక ఎన్నికల ముందే మండలి బుద్ధ ప్రసాద్ కరకట్టలపై పాద యాత్రతో హడావుడి చేశారు. ప్రస్తుతం కరకట్ట పటిష్టత కోసం నేడు మండలి కనీస ఆలోచన కూడా చేయకపోవడం దురదృష్టకరం ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు సంభవిస్తాయో ఎవరు ఊహించ లేము కాబట్టి ముందుగానే జాగ్రత్త పడాలని అందు నిమిత్త మండలి బుద్ధ ప్రసాద్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి దివిసీ మలోని కృష్ణానది కరకట్టను పటిష్టపరిచే విధంగా సత్వరమే చర్యలు చేపట్టాలని గౌతం డిమాండ్ చేశారు.

ఇంటి డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డోర్.నెం. 42-69-20, ఫ్లాట్ నెం. 440, డోర్.నెం. 42-69-21, ఫ్లాట్ నెం. 441, బ్లాక్ నెం. 18 లూనా సెంటర్ కాపురస్తులైన **చల్లగాలి దానియేలు (లేటు)** భార్య **చల్లగాలి ఎలిజబెత్** గారికి సంబంధించిన ఇంటి డాక్యుమెంట్ నెం.**(1) 2625/1988 తేది: 08-06-1988, (2) 887/1984 తేది: 14-02-1984** రు కలిగిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ **ది.29-08-2024** నాడు సింగ్‌నగర్ నందుపోయినవి. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకు కానీ, క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్ : **9000072591**

దోమలు బాబోయ్ దోమలు...

విశాలాంధ్ర-ఏ కొండూరు: ఏ కొండూరు మండలం లో పగలు రాత్రి అని తేడా లేకుండా దోమలు మండల ప్రాంత ప్రజలకు కంటి నిండా కునుకు లేకుండా పోతుంది. దోమ కాటుతో మరల ఎక్కడ వైరల్ జ్వరాల భారిన పడి ఆసు పత్రి పలు అవుతామేమోనని మండల ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మురుగునీటి కుంటలతో దోమల బెడద తో మండల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు సాయంత్రం ఆరు గంటల దాటితే దోమల దండయాత్ర ప్రారంభమవుతుంది గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు ఖాళీ స్థలాల్లోని మురుగునీటి గుంతల నుంచి దోమలు వేల సంఖ్యలో పుట్టుకు వస్తున్నాయి మలేరియా టైఫాయిడ్ వైరల్ తదితర విష జ్వరాలకు ప్రజలు కారణమయ్యే అవకాశాలు నానాటికి పెరిగిపోతున్నాయి గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త నిల్వలు ఎక్కువ అవడం వల్ల దోమలు బెడద ఎక్కువ అయిపోతుంది అని మండల ప్రాంత ప్రజల ఆరోపణ ఎక్కడపడితే అక్కడ మురుగునీరు ఆగిపోవడంతో దోమలకు మురుగునీరు కాలువలు ఆవాస కేంద్రాలుగ మారయని అని చెప్పవచ్చు గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మాణం సజావుగా ఉన్న అంతర్గత రహదారుల్లో సీసీ డ్రైన్ నిర్మాణ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు నిల్వలు ఉండి దోమల వృద్ధికి కారణం అవుతుంది అని చెప్పవచ్చు దోమల నివారణకు మాత్రం మండలంలోని

అధికారులు ఫాగింగ్ ప్రక్రియ మాత్రం నామమాత్రంగా చేస్తున్నారని మండల ప్రాంత ప్రజల ఆరోపణ మురుగునీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బంతులు విసరడం మలాదిన్ పిచికారి చేయడం అనే కార్యక్ర మాలను కాగితాలకే సరిపెడుతున్నారు. మండల ప్రాంత ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి గ్రామంలో పాగింగ్ నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రాంత ప్రజలు అధికారులను జిల్లా కలెక్టర్ ను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెయిన్స్ ఫలితాల్లో శ్రీ అక్షర ప్రభంజనం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల శ్రీ అక్షర కాలేజీ లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి. సాత్విక్ భానుకి ఈరోజు జై మెయిన్స్ ఫలితాలు విడుదల నేపథ్యంలో 99.09 శాతం లభించినది.పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా మెయిన్స్లో 99.09 శాతం సాధించిన ఏకైక విద్యార్థిగా శ్రీ అక్షర విద్యార్థి నిలవడం జరిగినది. నందిగామ నియోజకవర్గంలో ఏకైక వ్యక్తిగా నిలవడం జరిగింది.ఈ సందర్భంగా కాలేజీ వ్యవస్థాపకులు చైర్మన్ గడిపూడి శ్రీరామ్ మాట్లాడుతూ శ్రీఅక్షర విద్యా వ్యవస్థలు అంటే ఉత్తమమైన విద్యార్థులను తీర్చి దిద్ద టమే మా ధ్యేయమని క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తూ సాధారణ విద్యార్థులను అసాధారణ మైన విద్యార్థులుగా తీర్చిదిద్దటమే అక్షర విద్యాసంస్థల అజెండా అని శ్రీ అక్షర విద్య వ్యవస్థల నుంచి తన కృషి పట్టుదలతో జి మెయిన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకును సాధించిన జి సాత్విక్ భానుని అభినందించారు.

ఇండియన్ ఆయిల్ బంక్‌లో ఆర్డీవో తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో బుధవారం సాయంత్రం ఉయ్యూరు ఆర్డీవో బి ఎస్ హెచ్ షారోన్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. అయ్యంకి పంచాయతీ పరిధిలో పెట్రోల్ బంకు కోసం దరఖాస్తు చేసుకున్న లైసెన్సు దారుని భూమిని పరిశీలించి వివరాలు తెలుసుకొన్నారు. అలాగే మొవ్వ పరిధిలో గల ఇండియన్ ఆయిల్ బంక్ పని తీరు తెన్నులను పరిశీలించి వారికి ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చారు. వేములమడ గ్రామంలో కొనసాగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి సర్వేయర్ల ద్వారా దీనికి సంబంధించిన వివరాలను సేకరించారు. తహసీల్దార్ కే మస్తాన్, సివిల్ సప్లయిస్ డిటి కే శ్రీనివాసరావు, రీ సర్వే డిటి పి జగన్మోహన్రావు, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు, ఆర్ఐ విజయ్ దుర్గ, ఆయా సచివాలయాల వీఆర్వోలు, సచివాలయాలు సర్వేయర్లు పాల్గొన్నారు

బేతని చర్చి సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - ఘంటసాల: రెడ్డిగారి, మదర్, హెల్ప్, హ్యాండ్. సొసైటి (అండ్) బేతని చర్చి సేవలు ఆదర్శనీ యమని ఇన్‌ఛార్జి పోతన వెంకటకృష్ణారావు బుధవారం పేర్కొన్నారు. అలాగే దీనితో పాటుగా, దైవ సేవకులకు హంగర్ ఫండ్, కుట్టు మిషన్ నేర్పి, మిషన్లు ఇవ్వడం, ఇలా అనేకమైన సేవా కార్యక్రమాలు, మా సంస్థలు నిర్వహించ బడుతున్నాయని, సంస్థల. ఇన్చార్జ్, పోతన వెంకటకృష్ణారావు తెలిపారు.

ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన



విశాలాంధ్ర-విజయవాడ: మంటిస్సోరి ఫిజియోథెరఫీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరఫీ మెడికల్ క్యాంపు విశేషమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి వరదరాజ్, డాక్టర్ నీలిమా రతన్, డాక్టర్ నవ్య కొడాలి, డాక్టర్ ఆర్ కమల్‌కుమార్, డాక్టర్, విజయసుజాత, డాక్టర్ ఎస్ఎన్ఎస్ మౌనిక తదితరులతో పాటు బిపిటిలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్ నిర్మూలనకు పీఎంఐ పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ కంపెనీ (పీఎంఐ) ఇండియా అనుబంధ సంస్థ, ఐపిఎం (ఐపీఎం) ఇండియా, భారతదేశ ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజారోగ్యా న్ని కాపాడేందుకు కీలకమైన బ్లాక్ మార్కెట్ పొగాకు వాణిజ్యాన్ని నిర్మూలించేందుకు వివిధ రంగాలకు చెందిన, అంతర్జాతీయ సహకారా నికి పిలుపునిచ్చింది. ఫిక్కీ కాస్కేడ్ నివేదిక ప్రకారం, అక్రమ వ్యాపారం ఒక ప్రపంచ సంక్షోభం. ఇది ప్రపంచ స్థూల జాతీయో త్పత్తిలో 3 శాతం కన్నా ఎక్కువకు సమా నమైన ఏడాదికి 2 ట్రిలియన్ డాలర్ల అంచనా వేయబడిన షాడో ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది. అక్రమ వ్యాపారం చట్టబద్ధమైన వ్యాపారాలను బలహీనపరుస్తుంది. ప్రభుత్వా లకు రావలసిన కీలకమైన ఆదాయానికి గండి కొడుతుంది. నేర సంస్థలకు నిధులు సమకూ రుస్తూ, వినియోగదారులకు నియంత్రణ లేని ఉత్పత్తులను అందేలా చేస్తుంది. అక్రమ పొగాకు వ్యాపారం తీవ్రమైన ముప్పు. ఇది ఆర్థిక వృద్ధిని, అభివృద్ధిని అణచివేస్తుంది. నకిలీల నుంచి వినియోగదారులను రక్షించ డం, ఉత్పత్తుల అక్రమ రవాణాను, నకిలీని నిరోధించడం చాలా ముఖ్యం. అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా పోరా టంలో పీఎంఐ ముందంజలో ఉందని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉందని ఐపిఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

చెవిటికల్లులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలంలో కొత్తపేట మరియు చెవిటి కల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించా

రు. రైతులకు పంట నమోదు అవశ్యకత,సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి,కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం జరుగుతుందని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, విద్యార్థులు,రైతులతో కలిసి మొక్క జొన్న పొలం సందర్శించారు..మండల వ్యవ సాయ అధికారి కె. విజయ్ కుమార్,ఉద్యానశాఖ అధికారి శ్రీమతి నీలిమ గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గా ప్రసాద్, రుచి పాల్గొన్నారు.

14న స్కిల్ ఫెస్ట్ 2025

విశాలాంధ్ర-విజయవాడ: సిద్ధార్థ అకాడమి యాభై సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపు కుంటు న్న శుభతరుణాన్ని పురస్క రించుకొని మొఘల్ రాజపురం లోని వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పాఠశాలలో ఈ నెల 14 న స్కిల్ ఫెస్ట్ 2025 ను నిర్వహిస్తోందని పాఠశాల ప్రతినిధులు బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్ పర్సన్ డా. ఉమామహేశ్వరి చే ప్రా రంభించబడునని ఆసక్తిగల పాఠశాల, కళాశాల విద్యార్థులందరూ ప్రదర్శనను సందర్శించవచ్చని తెలిపారు.

మత్తు నిద్రలో విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర టౌన్ మచిలీపట్నం : రూల్స్‌ని వైలెట్ చేస్తున్న డి.1 సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అఖిల్, ఏడిఈ శ్రీనివాస్, ఉద్యోగులు అంటున్న ఉన్నతా ధికారులు. మచిలీపట్నం శివారులోని గో సంఘం టిడిడిసిపి ఇళ్లకు కరెంట్ ఇచ్చారు. కానీ సర్వీస్ నెంబర్లు ఇవ్వక పోవడాన్ని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. డిసెంబర్ నెల ఆఖరుకు 2024 లో కొత్తమీటర్లు, పవర్ కనెక్షన్ ఇచ్చారు. కానీ సర్వీస్ నెంబర్ ఈ రోజు వరకు ఇవ్వక పోవడానికి అక్కడ సమాధానం చెప్పే విద్యుత్ శాఖ అధికారులు కరువ య్యారనే వాదనలు లేకపోలేదు. ఒక్కసారే పవర్‌బిల్ ఇస్తే విద్యుత్ శాఖ అధికారులు చేసిన తుప్పుకు విద్యుత్ శాఖ అధికారు లు పవర్ బిల్ కడతారా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు కళ్లు తెరిచి వెంటనే సర్వీస్ నెంబర్లు ఇవ్వాలని కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన విజయవాడసిటీ, ఆటోనగర్, అ.100లు రోడ్డు, డోర్.నెం.54-1/1-39 కాపురస్తులు కలిగట్ల అప్పారావు గారి కుమారులు 1)శ్రీనివాసు, 2) సురేష్ గార్ల సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నాక్లయింట్లకు వారి తల్లిగారైన కలిగట్ల నాగమణి గారు ది.25-08-2010న దఖలు దస్తావేజు నెం. 4962/2010 యస్.ఆర్.ఓ. పటమట ద్వారా దఖలుచేసిన రీత్యా నా క్లయింట్లకు సంక్రమించి సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన నాక్లయింట్ల తల్లిగారైన కలిగట్ల నాగమణి గారు ది.31-07-2008న విక్రయదస్తావేజు నెం.4674/2008 పటమట యస్.ఆర్.ఓ. ద్వారా కొత్తమాసు సుబ్బలక్ష్మి గారి వద్ద నుండి కొనుగోలుచేసిన విక్రయ దస్తావేజు పోయినదని, దొరకలేదని తెలియజేస్తూ నాక్లయింట్ల పేరుతో పై దఖలు దస్తావేజు నెం.4962/2010 రిజిష్టర్ కాలమందు తెలియపరచి యున్నారు. కావున అట్టి ఆస్తిని మెస్సర్స్ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖాగా వుంచి ఋణమును నాక్లయింట్లు పొందబోవుచున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోగా నాకు గాని, నా క్లయింట్లకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయు గలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింట్లు మెస్సర్స్ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి వద్ద నుండి ఋణం పొందెదరని, తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింట్ల హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయ పరిధిలో చేరిన, పటమట సబ్ రిజిష్టారు వారి యిలాకా, పెనమలూరు(మం)లో చేరిన, కానూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన కానూరు గ్రాము తాలూకు ఆర్.ఎస్.నెం. 20/2రు దాఖలా ఆస్తికి హద్దులు :

1 వ అయిటం: చ.గ.84.5లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు హద్దులు:తూర్పు:పులి సరస్వతమ్మ గారి ఆస్తి,అ.26.0లు, దక్షిణం:యం.సంపత్‌కుమార్ రెడ్డి గారి ఆస్తి,అ.29.3, పడమర: యం.నరసింహారావు గారి ఆస్తి,అ.26.0లు,ఉత్తరం:కె. సుబ్బ లక్ష్మి గారు ఇతరులుకు విక్రయించిన ఆస్తి కొంత,2వ అయిటం దారి స్తలంకొంత,అ.29.3లు.యీనాలుగు హద్దులు మధ్య చ.గ. 84.5లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

2 వ అయిటం:చ.గ.14.5లు స్థిరాస్తి దారి స్థలముకు హద్దులు: తూర్పు:పులి సరస్వతమ్మ గారి ఆస్తి,అ.33లు,దక్షిణం:1వ అయిటం ఆస్తి,అ.4.0లు, పడమర:కె.సుబ్బలక్ష్మి గారు ఇతరు లుకు విక్రయించినఆస్తి,అ.33లు,ఉత్తరం:అ.16.6లు వెడల్పు గల పంచాయతీ రోడ్డు,అ.4.0లు.యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.14.5లు దారి స్తలమున్నూ,వెరశి 1, 2 అయిటంల దాఖలా చ.గ.99లు ఖాళీ నివేశన స్తలము యావద్విశిష్టములతోసహా.

సాంబేలు అంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. 4టి.హెచ్.3, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ తేది: 12-02-2025

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ ఆఫీసు: H.No.54-15-1/20, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: 1) డి.నెం.5-1-451, 1వ అంతస్థు, సుజికి షోరూం పైన, పల్నాడు రోడ్డు, నరసరావుపేట-522 601. గుంటూరు జిల్లా, ఏ.పి., (2 to 5) H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008, వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNRS00303273/362669, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ శివదుర్గా నాయక్ రమావతు, తండ్రి: కోటానాయక్ / శ్రీమతి నిర్మలాభాయ్ రామావత్, భర్త: శివదుర్గా నాయక్ & డి.నెం.6-287/సి, ఆర్‌యస్ నెం.259, కుంకలగుంట గ్రామం, నకరికల్లు మండలం, గుంటూరు జిల్లా, ఎపి & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ ఏడు కొండలు నాయక్ రమావతు, తండ్రి: దేవల నాయక్ & డి.నెం.6-284, కుంకలగుంట గ్రామం, నకరికల్లు మండలం, గుంటూరు జిల్లా, ఎపి, డిమాండ్ నోటీసు తేది: 23-02-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.3,38,393/- (మూడులక్షల ముప్పైఎనిమిదివేల మూడువందల తొంబైమూడు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:08-02-2025, స్థిరాస్తి వివరములు: డి.నెం.6-287/సి, ఆర్‌యస్ నెం.259, కుంకలగుంట గ్రామం, నకరికల్లు మండలం, గుంటూరు జిల్లా, ఎపి లోని 2135 చ॥అడుగుల ఆస్తికి హద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: ఆర్. హనుమానాయక్, తూర్పు: వీధి, పడమర: బి. హనుమానాయక్.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESMAT01102136/1159417, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ ఇంజమూరి శ్యామ్‌సన్, తండ్రి: ఆదాం / శ్రీమతి ఇంజమూరి యశోద, భర్త: శ్యామ్‌సన్ & సర్వే నెం.102/2, డి.నెం.4-122, యస్‌సి కాలని దగ్గర, పెద్దాపురం, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170 & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ హరిగల ఆదాం యశోద, తండ్రి: వీరయ్య & డి.నెం.5-46-1, యస్‌సి కాలని దగ్గర, పెద్దాపురం, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170, డిమాండ్ నోటీసు తేది: 11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,10,645/- (ఒక లక్ష పదివేల ఆరువందల నలభైఐదు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:07-02-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.102/2, డి.నెం.4-122, యస్‌సి కాలని దగ్గర, పెద్దాపురం, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170 లోని 131 చ॥మీ॥ల ఆస్తికి హద్దులు: పడమర: ఆర్ & బి రోడ్డు, తూర్పు: గ్రామ పంచాయితి రోడ్డు, దక్షిణం: గ్రామ పంచాయితి రోడ్డు, ఉత్తరం: నందిగామ వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNAI00991596/1252722, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ హరిబండ్ల చిన నాగయ్య, తండ్రి: రాజారావు / శ్రీమతి హరిబండ్ల నాగమణి, భర్త: చిన నాగయ్య & సర్వే నెం.98, డి.నెం.3-5, యస్‌సి కాలని దగ్గర, దొడ్డదేవరపాడు, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170 & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ నంద్రు పుల్లయ్య, తండ్రి: జయరాజు & డి.నెం.3-31, యస్‌సి కాలని దగ్గర, దొడ్డదేవరపాడు, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170, డిమాండ్ నోటీసు తేది: 20-10-2023, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,10,507/- (ఒక లక్ష పదివేల ఐదువందల ఏడు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:07-02-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.98, డి.నెం.3-5, యస్‌సి కాలని దగ్గర, దొడ్డదేవరపాడు, వీరులపాడు, కృష్ణా, ఎపి-521170 లోని 248 చ॥మీ॥ల ఆస్తికి హద్దులు: ఉత్తరం: రత్తాల దానయ్య గారి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయితి రోడ్డు, తూర్పు: గ్రామ పంచాయితి రోడ్డు, పడమర: రత్తాల గురవయ్య గారి ఇల్లు.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNAI00931702/1165542, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ మొహమ్మద్ నజీర్ బాబు, తండ్రి: బడేమియా / శ్రీమతి మొహమ్మద్ ముసిద్దికా బాను, భర్త: నజీర్ బాబు & సర్వే నెం.5/1, డి.నెం.4-44ఎ, వాటర్ ట్యాంక్ దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185 & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ షేక్ మోహిన్ ఖదీర్, తండ్రి: అబ్దుల రహీమ్ & డి.నెం.11-42, వాటర్ ట్యాంక్ దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185, డిమాండ్ నోటీసు తేది: 11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,51,070/- (ఒక లక్ష యాభైఒక్కు వెయ్యి డెబ్భై రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:08-02-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.5/1, డి.నెం.4-44ఎ, వాటర్ ట్యాంక్ దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185 లోని 86 చ॥మీ॥ల ఆస్తికి హద్దులు: పడమర: యస్‌కె. ఫయాజ్ గారి ఇల్లు, తూర్పు: పంచాయితి రోడ్డు, దక్షిణం: మొహమ్మద్ ఖదీర్ పాషా స్థలం, ఉత్తరం: యస్‌కె. సమీఉల్లా ఇల్లు.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESGUD01095457/842504, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ షేక్ దిలావర్, తండ్రి: అబ్దుల్ రెహమాన్ / శ్రీమతి షేక్ ఫాతిమా, భర్త: దిలావర్ & డి.నెం.41/2, మసీదు దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185 & హామీదారు పేరు మరియు చిరునామా: శ్రీ అక్రమ్ పాషా, తండ్రి: అన్వర్ & డి.నెం.10-31, మసీదు దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185, డిమాండ్ నోటీసు తేది: 11-05-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,47,352/- (ఒక లక్ష నలభైఏడువేల మూడువందల యాభైరెండు రూపాయలు) స్వాధీన పరచుకున్న తేది:08-02-2025, స్థిరాస్తి వివరములు: సర్వే నెం.5/1, డి.నెం.41/2, మసీదు దగ్గర, పెండ్యాల, కంచికచర్ల, కృష్ణా, ఎపి-521185 లోని 38 చ॥మీ॥ల ఆస్తికి హద్దులు: పడమర: షేక్ సుదాన్ భూమి, తూర్పు: సయాద్ మహబూబ్ మియా గారి ఇల్లు, దక్షిణం: సయాద్ మహబూబ్ మియా గారి ఇల్లు, ఉత్తరం: దారి మరియు సయాద్ మహబూబ్ మియా భూమి.

స్థలం: విజయవాడ
తేది: 07-02-2025
సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

16న గుడివాడలో 10కె రన్

స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : పర్వతనేని జగన్‌మోహనరావు వర్ధంతిని పురస్కరించుకుని స్టేడియం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదిన 10కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యలవర్తి మాట్లాడుతూ ఈ నెల 16వ తేది ఉదయం 6గంటలకు జగన్‌మోహనరావు మెమోరియల్ అధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో పురుషులకు 10కె రన్, 6కె రన్ స్త్రీలు, బాలబాలికలకు, 4కె రన్ 12సంవత్సరాలలోపు బాలబాలికలకు వేరువే రుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేర్లులను ఈ నెల 15తేది లోపు నమోదు చేసుకోవాలన్నారు. స్టేడియం కమిటి సభ్యులు పర్వతనేని ఆనంద్ పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ పై మాంసం అమ్మకదారులకు సూచనలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: జిల్లాలో కోళ్ళ మరియు పక్షుల ద్వారా బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న సందర్భంలో జిల్లా లోని ప్రతి గ్రామ పంచాయతీ నందు ప్రత్యేక పారిశుధ్య కార్యకరమములు నిర్వహించి బర్డ్ ఫ్లూ వ్యాధి సోకకుండా గ్రామ ప్రజలను సంరక్షించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో పంచాయితీ సిబ్బంది మాంసం అమ్మకదారుల దుకాణాలను సందర్శించి వారికి బర్డ్ ఫ్లూ పై అవగాహన మరియు తగు సూచనలు చేశారు. జిల్లాల నుంచి వచ్చేటువంటి కోళ్లు మరియు ఎగ్స్ ని కొనుగోలు చేయడం మరియు వాటిని తిరిగి అమ్మడం తాత్కాలికంగా నిలిపివేయాలి సూచించారు.

గంగానమ్మ ఆలయం పునర్నిర్మాణం

విశాలాంధ్ర టౌన్ మచిలీపట్నం : స్థానిక ఈడేపల్లి గంగానమ్మ తల్లి ఆలయ పున: నిర్మాణ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రాంగ ణంలో శాస్త్రోక్తంగా పుణ్య దంపతులచే వేద పండితుల మంత్రోచ్చారణలతో హోమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ ను ఆలయ ధర్మకర్తలు సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో బండి రామకృష్ణ పాల్గొని భక్తులకు అమ్మవారి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. జనసేన పార్టీ డివిజన్ ఇన్చార్జ్ మహమ్మద్ షాహినా బేగం, జనసేన పార్టీ నాయకులు దేవనూరి వీరబాబు, మహమ్మద్ సమీర్, గద్దం రాజు, గణేష్, మైఖేల్, ఆలయ ధర్మకర్తలు బ్రహ్మయ్య, రాంబాబు పాల్గొన్నారు.

మాఘ పౌర్ణమి సముద్ర స్నానాలు

విశాలాంధ్ర టౌన్ మచిలీపట్నం : కోడూరు మండలం హంసలదీవి పుణ్యక్షేత్రంలో బుధవారం మాఘపౌర్ణమి సముద్ర స్నానాలకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తరలివచ్చిన భక్తులకు దాతలు తమవంతు సహకారం అందించారు. హంసలదీవి గ్రామంలోని పోతురాజు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో భక్తులకు ఐదు క్వింటాళ్ల పులిహోర, మూడు క్వింటాళ్ల రవ్వకేసరి, 50 వేల వాటర్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, నీటి సంఘం అధ్యక్షులు ఇజ్జినేని శివాజి,గంగుల రాజగోపాల్, చేబోయిన సుదాకర్, ఇజ్జినేని బాలాజీ పర్యవేక్షణలో నిర్వహించారు. కోడూరు డీసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు మూడువేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కూటమి నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు తదితరులు పాల్గొన్నారు.

సాగులో భూమిలేని పేదలు

- గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు
- ఇన్‌పుట్ సబ్సిడీ కౌలు రైతులకే ఇవ్వాలి
- మేకల డేవిడ్ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్రంలో భూమిలేని పేదలు నూటికి 70 శాతం మంది కౌలు రైతులేనని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఈరోజు బుధవారం సమగ్రమైన కౌలు రైతుల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తిరువూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు కౌలు రైతులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మేకల డేవిడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సాగు కోసం పేదలు భూ యజమాని వద్ద భూమి ఎకరాకు 20 వేల నుండి 30 వేల రూపాయల వరకు కౌలుకు తీసుకొని ఆరుగాలం కుటుంబం మొత్తం కష్టించి చెమటోడ్చి పంటలు పండిస్తే వాటికి గిట్టుబాటు ధర లేక కొని నాథుడు లేక కౌలు రైతుల అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆత్మ హత్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నివారించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కౌలు రైతుల ఎడల చిత్తశుద్ధి ఉంటే గ్రామసభలు నిర్వహించి భూ యజమానితో సంబంధం లేకుండా వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలు కార్డులు మంజూరు చేయాలని గుర్తింపు పొందిన కౌలు దారులకి రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారం రెండు లక్షల రూపా యల వరకు హామీలేని పంట రుణాలు ఇవ్వాలని ముఖ్యంగా కౌలు గుర్తింపు కార్డులు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీ లేని పంట రుణాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతివృష్టి లేక అనావృష్టి చీడపీడల వల్ల పంటలు నష్టపోతే కౌలుదారునికి ఇన్పుట్ సబ్సిడీ అందించాలని రాష్ట్రంలో రైతులు బాగుంటేనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని డేవిడ్ తెలిపారు. రాష్ట్రంలో అధిక సంఖ్యాకంగా కౌలు రైతులు దేవాదాయ మరియు ధర్మాదాయ వక్ఫ్ భూములు సాగు చేస్తున్నారని ఆ రైతులకు ఉద్యాన వన పథకాలను బ్యాంకులు ఇచ్చే పంట రుణాలు వర్తింపజేయాలని కౌలు రైతులు పండిస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేయాలంటే భూ యజమానితో సంబంధం లేకుండానే ఈ క్రాప్ నమోదు చేయాలని ఆ పంటలో అమ్ముకునే వెసులు బాటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే నాగుల మీరా మాట్లాడ ుతూ కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి తమ చెప్పు చేతల్లో ఉన్న వారికి బినామీ దారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారని నిజమైన కౌలుదారులను అధికారులు గుర్తించాలని. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఎనిమిది నెలల కాలంలో సుమారు 100 మంది రైతులు మరియుకౌలు రైతులు. ఆత్మ హత్యలు చేసుకొని ప్రాణాలు కోల్పోయా రని ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలేనని ఆత్మహత్య చేసుకున్న రైతులు కౌలు రైతులకు తక్షణమే ఎక్స్. గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ ధర్నా అనంతరం తాసిల్దార్ కు వివిధ డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్. ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని.రైతులు బాణాల అశోక్.అయినాల ముత్తయ్య ఎం కన్నయ్య. ఎస్కే హసన్ పల్లపు మురళి ఆర్వీ రామారావు అధిక సంఖ్యలో కౌలురైతులు పాల్గొన్నారు.

సక్రమంగా వ్యర్థాల నిర్వహణ

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సేకరించిన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరగాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా బుధవారం కొత్తవంతెన జంక్షన్, సాంబమూర్తి రోడ్, అజిత్ సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ కచ్చితంగా జరగాలని, సేకరించిన వ్యర్థాలను అజిత్ సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌లో వ్యర్థ నిర్వహణ సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించా రు. ఈ పర్యటనలో సీపీ జీవీజీఎస్‌వీప్రసాద్, ఇంచార్జ్ సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంహెచ్‌వో డా. బాబుశ్రీనివాస్, ఇన్‌చార్జ్ వెహికల్ డిపో ఈఈ ఏసుపాదం పాల్గొన్నారు.

అపరాధ రుసుం లేకుండా ట్రేడ్ లైసెన్సు చెల్లించండి

2025-26 ఏడాదికి వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేసుకోవాలని, నోటీసులు జారీ అయిన వారు ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించాలని లైసెన్సు ఫీజు చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రొఫైలింగ్‌ను 15 కల్లా పూర్తి చేయండి

ఫిబ్రవరి 15 కల్లా స్వయం సహాయక బృందాల ప్రొఫైలింగ్‌ను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. స్థానిక పెజ్జోనిపేట, పూర్ణానందపేట, హౌస్ట్‌పేట, పప్పుల మిల్ ప్రాంతంలోని సచివాలయాలను కమిషనర్ బుధవారం సందర్శించి ఆర్‌పీలు చేస్తున్న ఆన్‌లైన్ ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో యూసీడీ పీవో వెంకట నారాయణ వీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాన్ని పరిశీలన కమిషనర్

స్థానిక విద్యాధరపురం, సితార సెంటర్‌లో జరిగిన కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ అగ్ని ప్రమాద స్థలాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖాధికారులు సమన్వయంతో శీఘ్రంగా చర్యలు తీసుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజిన్ ఉపయోగించి తక్షణ చర్యలు చేపట్టి పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పిన కమిషనర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఎస్టేట్‌ఆఫీసర్, రిజినల్‌ఫైర్ ఆఫీసర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన ఆయన జోనల్ కమిషనర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ:ఇటీవల మృతి చెందిన సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు రాజనాల గోపాలకృష్ణ కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం 8 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక నాయకులు యాసం శ్రీనివా సరావు, అన్నవరెడ్డి నాగేశ్వరరావు, మాదాసు కుమార్, పెను మూడి చంద్రశేఖర్, బండారి నాగభూషణం రాజనాల వీరబాబు లు ఐదవ వార్డులోని గోపాలకృష్ణ నివాసానికి వెళ్లి గోపాలకృష్ణ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. గోపాలకృష్ణ కుటుంబ సభ్యులకి నగదు అందజేశారు.

శ్రీల ప్రభుపాదులకు మహా కుంభమేళాలో 'విశ్వగురు' బిరుదు ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ: అఖారాలు సమష్టిగా భారతదేశపు అత్యుత్తమ సాంస్కృతిక రాయబారికి చరిత్రలో మొదటిసారిగా మరియు ఏకైక బిరుదును ప్రదానం చేశారు.మహా కుంభమేళా శుభ సందర్భంగా ఇస్కాన్ మరియు ప్రపంచవ్యాప్త హరే కృష్ణ ఉద్యమ వ్యవస్థాపక-ఆచార్యులు శ్రీమద్ ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాదులకు అఖిల భారతీయ అఖారా పరిషద్ చేత విశ్వగురు బిరుదు ప్రదానం చేయబడింది. అఖారా పరిషద్ అధ్యక్షులు హెచ్.హెచ్ మహంత్ రవీంద్ర పురి జీ మహారాజ్, నిరంజని అఖారా ఆచార్య మహా మండలేశ్వర్ స్వామి కైలాశానంద గిరి జీ మహారాజ్, అవాహన్ అఖారా ఆచార్య మహామండలేశ్వర్ అవధూత్ అరుణ్ గిరి జీ మహారాజ్, వివిధ అఖారాల నుండి ఇతర మహామండలేశ్వరులు, కార్యదర్శులు, వరిష్ఠ సాధువులు పాల్గొన్నారు. ప్రపంచ హరే కృష్ణ ఉద్యమ చైర్మన్ మరియు మెంటర్, ఇస్కాన్ బెంగళూరు సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ చంచలపతి దాస కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ కృష్ణుని సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఆయన చేసిన అగ్రగామి ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని మార్చాబద్దారని తెలిపారు.

ఐదు ఫాస్ట్ ఛానళ్లను ప్రారంభించిన శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్ టీవీ ప్లస్, శామ్‌సంగ్ యొక్క ఫ్రీ యాడ్-సపోర్టెడ్ స్ట్రీమింగ్ టీవీ (ఫాస్ట్) సర్వీసు, శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఇండియాలో ప్రత్యేకంగా ఐదు కొత్త ఫాస్ట్ ఛానెల్‌లను ప్రారంభించడానికి వార్నర్ బ్రదర్స్‌తో కలిసి పనిచేసింది. ఈ డబ్ల్యూబీటీవీ ఛానెళ్లు అధిక నాణ్యత, ఉచిత వినోదం కోసం డిమాండ్‌ను తీర్చడం ద్వారా స్ట్రీమింగ్ ప్రేక్షకులకు ప్రీమియం కథను అందిస్తాయి. హిందీ కార్యక్రమాలపై బలమైన దృష్టి సారించి, ఈ కొత్త ఫాస్ట్ ఛానెల్‌లు ప్రాంతీయ, పట్టణ ప్రేక్షకులను లీనమయ్యేలా చేయడానికి రూపొందించబడ్డాయి. శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఇండియా పార్టనర్‌షిప్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ కునాల్ మెహతా ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విభిన్న శ్రేణి ప్రీమియం ప్రోగ్రామింగ్‌ను అందిస్తూ, శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలు, మొబైల్ పరికరాల్లో వీక్షకులను ఆకర్షించడానికి ఈ చానెళ్లు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.